ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 06.03.2026 సమయం. 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయం వెన్నెముక వంటిదని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.

2. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్మూలనకు, ప్రపంచ ఆరోగ్య సహకారాన్ని బలోపేతం చేసేందుకు భారత్ కట్టుబడి ఉందని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జెపీ నడ్డా తెలిపారు.

3. భారత వైమానిక దళానికి చెందిన సుఖోయ్-30MKI యుద్ధ విమానం ప్రమాదంలో ఇద్దరు పైలట్లు ప్రాణాలు కోల్పోయారు.

4. టి20 క్రికెట్ ప్రపంచ కప్‌లో భాగంగా గత రాత్రి ముంబైలో జరిగిన రెండవ సెమీ ఫైనల్లో ఇంగ్లాండ్‌ను 7 పరుగుల తేడాతో ఓడించి భారత్ ఫైనల్‌కు చేరుకుంది.

**PM-AGRI WEBINAR**

భారత ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయం వెన్నెముక లాంటిదని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగిన వెబినార్‌లో ప్రధానమంత్రి మాట్లాడుతూ... వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడానికి ప్రభుత్వం నిరంతరం అనేక చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ప్రస్తుతం మన దేశం ఆహార, పప్పుధాన్యాలు, నూనెగింజల ఉత్పత్తిలో రికార్డు స్థాయిలో నమోదు చేస్తోందని సంతోషం వ్యక్తం చేశారు.

**BYTE - NARENDRA MODI**

రసాయన రహిత వ్యవసాయం, ప్రకృతి వ్యవసాయాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని మోదీ చెప్పారు. 2026-27 కేంద్ర బడ్జెట్‌లో ప్రభుత్వం అధిక విలువ కలిగిన వ్యవసాయ ఉత్పత్తులపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద ఇప్పటివరకు దాదాపు 10 కోట్ల మంది రైతులు 4 లక్షల కోట్ల రూపాయలకు పైగా లబ్ధి పొందారని, అలాగే ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద దాదాపు 2 లక్షల కోట్ల రూపాయల క్లెయిమ్‌లు పరిష్కరించబడ్డాయని నరేంద్రమోదీ వివరించారు.

**BYTE - NARENDRA MODI**

ఈ వెబినార్ ప్రధానంగా జీడిపప్పు, కొబ్బరి, గంధపు చెక్క, అగరు చెక్క, బాదం, వాల్‌నట్ వంటి అధిక విలువ కలిగిన పంటల సామర్థ్యాన్ని వెలికితీయడంపై దృష్టి సారించింది. వీటితో పాటు పాడి పరిశ్రమ రంగంలో ప్రైవేట్ పెట్టుబడులు, మత్స్య సంపద కోసం రిజర్వాయర్లు, అమృత్ సరోవర్ల అభివృద్ధి, స్వయం సహాయక బృందాలు తయారు చేసిన ఉత్పత్తులకు మార్కెట్ సదుపాయాన్ని విస్తరించడం వంటి అంశాలపై ఈ సెషన్లలో చర్చించనున్నారు.

NSD

**PM- SANSKRIT SUBHASHITAM**

లక్ష్యాలను సాధించడంలో దృఢ సంకల్పం, సహనం ప్రాముఖ్యతను ప్రముఖంగా ప్రస్తావిస్తూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు ఒక సంస్కృత సుభాషితాన్ని ప్రజలతో పంచుకున్నారు. భారతదేశ ప్రజలు తమ అచంచలమైన దృఢ సంకల్పంతో ఏ పనిని అయినా సుసాధ్యం చేస్తారని ప్రధానమంత్రి సామాజిక మాధ్యమ పోస్ట్ లో పేర్కొన్నారు.

NSD

**NADDA - WHO**

గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్మూలనకు, ప్రపంచ ఆరోగ్య సహకారాన్ని బలోపేతం చేయడానికి భారత్ కట్టుబడి ఉందని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జెపీ నడ్డా తెలిపారు. ఈ వ్యాధిని అరికట్టడానికి నివారణ, స్క్రీనింగ్, ముందస్తు గుర్తింపు, సకాలంలో చికిత్సపై దృష్టి సారించి ఈ వ్యాధిని ఎదుర్కొనేందుకు భారత్ బహుముఖ వ్యూహాన్ని అవలంభించిందని

తెలిపారు. 30 నుండి 65 ఏళ్ల మధ్య వయస్సు గల మహిళల కోసం 'ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల్లో, ఇతర ఆరోగ్య కేంద్రాల్లో స్క్రీనింగ్ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా 8.6 కోట్లకు పైగా మహిళలకు స్క్రీనింగ్ నిర్వహించామని మంత్రి వెల్లడించారు. దేశవ్యాప్త HPV టీకా కార్యక్రమాన్ని ఫిబ్రవరి 28న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. 14 ఏళ్ల వయస్సు గల సుమారు 1.2 కోట్ల మంది కౌమార బాలికలకు టీకాలు వేయడమే ఈ ప్రచారం ముఖ్య ఉద్దేశ్యం.

బైట్ ... జెపీ నడ్డా

NSD

**SUKHOI CRASH**

అస్సాంలో భారత వైమానిక దళానికి చెందిన సుఖోయ్-30MKI యుద్ధ విమానం కర్బి ఆంగ్‌లాంగ్ జిల్లాలోని బోకాజన్ ఉపవిభాగంలోని ఇంగ్లాంగ్ ఎకోపీ కొండ వద్ద కుప్పకూలింది. జోర్హాట్ ఎయిర్‌బేస్ నుండి సుమారు 60 కిలోమీటర్ల దూరంలో ఈ ప్రమాదం జరిగింది. చోకిహోలా గ్రామానికి చెందిన స్థానికులు ముందుగా ప్రమాద స్థలాన్ని గుర్తించి ఇద్దరు పైలట్ల మృతదేహాలను వెలికితీశారు.

ఈ విమాన ప్రమాదంలో స్క్వాడ్రన్ లీడర్ అనుజ్, ఫ్లైట్ లెఫ్టినెంట్ పూర్వేష్ దురాగ్కర్ మరణంపై రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. అధికారుల ధైర్యం, సేవ ఎప్పటికీ గుర్తుంచుకుంటామని సోషల్ మీడియా పోస్టులో తెలిపారు.

NSD

**KIRTI VARDHAN-RAISINA DIALOGUE**

గ్లోబల్ సౌత్ దేశాల అభివృద్ధికి స్థిరమైన సముద్ర వృద్ధి అవసరమని కేంద్ర మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ చెప్పారు. భారతదేశ నిర్ణయాలు ఎప్పుడూ జాతీయ ప్రయోజనాల ఆధారంగానే ఉంటాయని, ఏ ఒక్క కూటమితోనూ దేశం గుడ్డిగా జట్టు కట్టదని తెలిపారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో ఏకపక్షంగా యథాతథ స్థితిని మార్చే ప్రయత్నాలను భారత్ వ్యతిరేకిస్తుందని, అంతర్జాతీయ సముద్ర చట్టాలకు కట్టుబడి నౌకాయాన స్వేచ్ఛను సమర్థిస్తుందని పేర్కొన్నారు.

**బైట్ ... కేంద్ర మంత్రి కీర్తి వర్ధన్ సింగ్**

NSD

## QATAR - US AIRBASE ATTACKED

దోహా సమీపంలోని అల్-ఉదైద్ ఎయిర్‌బేస్‌ను లక్ష్యంగా చేసుకుని జరిగిన డ్రోన్ దాడిని తమ వైమానిక రక్షణ దళాలు విజయవంతంగా అడ్డుకున్నట్లు ఖతార్ రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. పశ్చిమ ఆసియాలోనే అత్యంత పెద్దదైన ఈ అమెరికా సైనిక స్థావరంపై దాడిని గుర్తించిన వెంటనే రక్షణ వ్యవస్థలు ధ్వంసం చేశాయి. ప్రస్తుతం భద్రతా ముప్పు తొలగిపోయిందని, పరిస్థితి తిరిగి సాధారణ స్థితికి చేరుకుందని అధికారులు ప్రకటించారు. గత కొన్ని రోజులుగా ఈ ప్రాంతంలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయని, మార్చి 3వ తేదీన కూడా ఇదే స్థావరంపై క్షిపణి దాడి జరిగినట్లు నివేదికలు పేర్కొన్నాయి.

NSD

## NEPAL COUNTING

నేపాల్ లో జరిగిన పార్లమెంటు ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. రాష్ట్రీయ స్వతంత్ర పార్టీ 23 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతుండగా, నేపాలీ కాంగ్రెస్, సిపిఎన్-యుఎంఎల్ పార్టీలు చెరో మూడు స్థానాల్లో ఆధిక్యంలో ఉన్నాయి. ఈ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఈరోజు అర్ధరాత్రి కల్లా పూర్తవుతుందని అంచనా వేస్తున్నారు. ఈ ఎన్నికల్లో సుమారు 60 శాతం ఓటింగ్ నమోదైంది. గత ఏడాది మాజీ ప్రధానమంత్రి కెపి శర్మ ఓలీ నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం పతనానికి దారితీసిన 'జెన్-జెడ్' నిరసనల తర్వాత జరిగిన మొదటి జాతీయ ఎన్నికలు కావడం విశేషం. ప్రస్తుతం పరిస్థితిని గమనిస్తే రాష్ట్రీయ స్వతంత్ర పార్టీ స్పష్టమైన ఆధిక్యత దిశగా దూసుకుపోతోంది.

NSD

## T20 WORLD CUP

ఐసిసి పురుషుల టి20 క్రికెట్ ప్రపంచ కప్‌లో భాగంగా గత రాత్రి ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరిగిన రెండవ సెమీ ఫైనల్లో ఇంగ్లాండ్‌ను 7 పరుగుల తేడాతో ఓడించి భారత్ ఫైనల్‌కు చేరుకుంది. 254 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లాండ్ 20 ఓవర్లలో 7

వికెట్లకు 246 పరుగులు చేసింది. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన భారత్ 20 ఓవర్లలో 7 వికెట్లకు 253 పరుగులు చేసింది. సంజు సామ్సన్ 42 బంతుల్లో 89 పరుగులు చేయగా, శివం దూబే 43 పరుగులు చేశారు. ఇంగ్లాండ్ తరపున జాకబ్ బెథెల్ 48 బంతుల్లో 105 పరుగులు చేశారు. సంజు సామ్సన్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యారు. ఆదివారం అహ్మదాబాద్‌లోని నరేంద్రమోదీ స్టేడియంలో జరిగే ఫైనల్ మ్యాచ్ లో భారత్, న్యూజిలాండ్‌తో తలపడుతుంది.

NSD

**IMD WEATHER**

రాగల 24 గంటల పాటు కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాం, గుజరాత్ తీర ప్రాంతాలు, గోవా, కొంకణ్ ప్రాంతాలలో వేడితో కూడిన ఉక్కపోత ఉంటుందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. దేశంలోని వాయువ్య ప్రాంతాలలో గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 4 డిగ్రీల సెల్సియస్ నుండి 6 డిగ్రీల సెల్సియస్ వరకు ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉంది.

NSD

**BISHAL DP-I 06.03.2026**

**PM - WEBINAR AGRICULTURE**

Prime Minister Narendra Modi has said that Agriculture remains the backbone of India’s economy and a strategic pillar for the country's long-term development journey. Addressing a Post Budget Webinar on the theme Agriculture and Rural Transformation through video conferencing, Mr Modi said, the government has consistently taken several steps to strengthen the agriculture sector. He said, this year’s Union Budget gives a strong push to agriculture and rural transformation. Mr Modi highlighted that India is currently witnessing record production across food grains, pulses and oilseeds.

(**Byte - Narendra Modi)**

Prime Minister Modi stressed on the need to strengthen chemical-free farming and natural farming with focus on exports. He said, in the Union Budget 2026-27, the government has also focused on high-value agriculture product. Mr Modi said, around ten crore farmers have received more than four lakh crore rupees under the PM Kisan Samman Nidhi. He added that claims worth around two lakh crore rupees have been settled so far under the

Pradhan Mantri Fasal Bima Yojana. Mr Modi said, government has generated around nine crore digital Farmer IDs.

(**Byte - Narendra Modi)**

The Post-Budget Webinar focuses on promoting high-value agriculture by unlocking the potential of crops such as cashew, coconut, sandalwood, agarwood, almonds, walnuts and pine nuts. The sessions will also deliberate upon private sector investment and entrepreneurship in the animal husbandry value chain, integrated development of reservoirs and Amrit Sarovars for fisheries, and expanding market access for products made by rural women entrepreneurs through Self Help Entrepreneurs.

<><>DIPENDRA/1145

**SHUKLA :: AARTI MP-I 06.03.2026**

**SUKHOI CRASH**

In Assam, an Indian Air Force (IAF) Sukhoi - 30MKI fighter jet crashed at Inglong Ekopi Hill in Bokajan Sub Division of Karbi Anglong district during a routine training mission approximately 60 km from Jorhat Air Base. The aircraft, which took off from Jorhat air base 47 squadron, lost radar contact at 7:42 pm yesterday. Locals of the Chokihola village of Bokajan sub-division were the first to locate the crash position and reached the crashed site and recovered the two dead bodies of the pilot.

**AMINUL HAQUE JWADDER /GUWAHATI/MAIL/0755**

**BISHAL DP-I 06.03.2026**

**RAJNATH - CONDOLENCE**

Defence Minister Rajnath Singh today expressed grief over the loss of Squadron Leader Anuj and Flight Lieutenant Purvesh Duragkar in the tragic Su-30 crash. Sukhoi- 30MKI fighter jet crashed at Inglong Ekopi Hill in Bokajan Sub Division of Karbi Anglong district during a routine training mission approximately 60 km from Jorhat Air Base yesterday. In a social media post, Mr Singh said that the courage and service of the officers will always be remembered with pride and gratitude. Reaffirming that the nation stands firmly with the bereaved families in this hour of grief, the Minister extended his condolences to the grieving families.

**<><>DIPENDRA/ROHAN/1011HRS**

**BISHAL DP-I 06.03.2026**

**PM- SANSKRIT SUBHASHITAM**

Prime Minister Narendra Modi today shared Sanskrit Subhashitam, highlighting the importance of determination and patience in achieving goals. In a social media post, the Prime Minister said that the people of India, with their unwavering determination, make any task possible. He added, through their tireless hard work in the right direction, the countrymen demonstrate that even the grandest goals can be achieved.

**<><>DRISHTI/0859 HRS**

**SHUKLA DP-II 06.03.2026**

**NEPAL COUNTING**

In Nepal, preliminary trends depict the Rastriya Swatantra Party leading in 23 seats, while Nepali Congress and CPN-UML are leading in three each. Vote counting for the House of Representatives elections is expected to be completed by tonight. The elections recorded a voter turnout of around 60 percent. These polls are the first national elections since the violent Gen Z-led protests last year that led to the fall of the coalition government headed by former Prime Minister KP Sharma Oli.

<><>**RUPESH/PTI/0849HRS**

**BISHAL DP-II 06.03.2026**

**QATAR - US AIRBASE ATTACKED**

Qatar’s Ministry of Defence today said that its Air Defence Forces successfully intercepted a drone attack targeting Al-Udeid Airbase in Doha, which is the largest military base of the United States in West Asia. Qatar's Interior Ministry said the security threat had been eliminated and the situation had returned to normal, after residents were instructed to remain indoors during an elevated emergency alert.

**CHIRAG/NET/1040 HRS**

**BISHAL DP-I 06-03-2026**

**KIRTI VARDHAN-RAISINA DIALOGUE**

Minister of State for External Affairs Kirti Vardhan Singh today emphasized that a stable maritime growth is essential for the global south. Delivering ministerial remarks on the second day of Raisina Dialogue 2026 in New Delhi, he underlined that India's decisions are guided by national interests and are not aligned with any single bloc. The Minister added that the

country consistently upholds freedom of navigation and uncross, opposing unilateral attempts to change the current situation in the Indo-Pacific. Further, Mr Singh noted that whether in Ukraine or West Asia, India consistently emphasizes dialogue and diplomacy while advancing initiatives such as the India-Middle East-Europe Economic Corridor to promote connectivity and stability. He said that India shares a vision for a free, open, inclusive and cooperative Indo-Pacific with the United States, while with Europe, India's cooperation rests on shared democratic values and pragmatic negotiations. The Minister highlighted that as India assumes the BRICS chairmanship, it focuses on four big pillars including resilience, innovation, cooperation, and sustainability. **[S/B- KIRTI VARDHAN SINGH**

**PRIYA/1052HRS**

**SHUKLA MP-I 06.03.2026**

**IMD WEATHER**

India Meteorological Department (IMD) has forecast hot and humid conditions over Coastal Andhra Pradesh, Yanam, coastal areas of Gujarat, Goa and Konkan till tomorrow. The weather agency said that maximum temperatures are likely to continue to be above normal by 4 to 6 degrees Celsius over Northwestern parts of the country. Similarly, temperatures will rise by 3 to 5 degree Celsius over adjoining Central India during the week.

**DRISHTI/0647**

**SHUKLA MP-I 06.03.2026**

**NADDA - WHO**

Union Health Minister Jagat Prakash Nadda has reaffirmed India's strong commitment to eliminating cervical cancer as a public health problem and strengthening global health cooperation. Virtually addressing a press briefing on global health issues with the World Health Organization (WHO) Director General Tedros Adhanom Ghebreyesus, the minister said India has adopted a multi-pronged strategy to combat the disease focusing on prevention, screening, early detection and timely treatment. He said screening services for cervical cancer using Visual Inspection with Acetic Acid (VIA) are now available at Ayushman Arogya Mandirs and other health facilities for women between 30 and 65 years of age. Under the National Programme for Prevention and Control of Non-Communicable Diseases, over 86 million women have already been screened across the country.

Mr Nadda also highlighted the nationwide vaccination campaign against Human Papillomavirus (HPV). He said the campaign was launched on 28th February by Prime Minister Narendra Modi and aims to vaccinate about 12 million adolescent girls aged 14 years. The vaccination drive will run for 90 days and follows a single-dose schedule using the Gardasil Quadrivalent vaccine, which is being provided free of cost at government health facilities.

**CB/SUPARNA/ISHANI/0505**

**SHUKLA MP-II 06.03.2026**

**T20 WORLD CUP**

In the ICC Men's T20 Cricket World Cup, India stormed into the final defeating England by 7 runs in the second Semi-final at the Wankhede Stadium in Mumbai last night. Chasing a target of 254, England scored 246 for 7 in stipulated 20 overs. Earlier, put into bat, India piled up mammoth 253 for 7 in 20 overs. Sanju Samson made dazzling 89 off 42 while Shivam Dubey contributed 43 runs for the hosts. Jacob Bethell made brilliant 105 off 48 balls for England. Sanju Samson was adjudged player of the match. India will face New Zealand in the finals on Sunday at the Narendra Modi Stadium in Ahmedabad.

**CB/NET/TV/0404**